క్లుప్తంగా

రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం ఖాయం



కలవపూడిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కాళ్ల: సార్వత్రిక ఎన్నికల్లో ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు,ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల గెలుపు ఖాయమని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పెన్మత్స ప్రసాదరాజు అన్నారు. సోమవారం కాళ్ల మండలం కలవపూడిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వారం రోజుల పాటు అహర్నిశలు శ్రమించి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకందించిన సంక్షేమం పై వారికి మరింత వివరించాలన్నారు.రాష్ట్ర చరిత్రలో ప్రజలకు ఇంతగా మంచి చేసిన ముఖ్యమంత్రి ఎవ్వరూ లేరని మరింత మంచి జరగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బర్రే గంటయ్య, వెంకటేశ్వర్లు, రాంబాబు, సూరి, మురళీరాజు, రాంబాబు, అంజి, నాగరాజు, సురేష్,అంజు, కోల్లాటి శ్రీను, తిరుమాని రామాంజనేయులు, కనకరాజు, కొల్లాటి రంగరావు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులను గెలిపించండి



స్థానిక బ్రాహ్మణ వీధిలో వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం

ఆకివీడు: వైఎస్సార్‌పీ విజయమే ధ్యేయంగా పార్టీ శ్రేణులు విశేష ప్రచారం కొనసాగిస్తున్నారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలోనూ, మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం జోరందుకుంది. ఫ్యాన్ గాలి వేగంగా వీచే విధంగా ప్రచార హోరెత్తిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి మాట్లాడుతూ వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయం ఖాయమన్నారు. బీసీ మహిళగా ఉన్న ఎంపీ అభ్యర్థి గూడూరు ఉమాబాల, ప్రజా క్షేత్రంలో నిత్యం సేవలందిస్తున్న ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్.నర్సింహరాజు విజయం నల్లేరుపై నడకేనన్నారు. ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు తమ మనోభావాల్ని వ్యక్తంచేస్తూ విజయం మీదేనమ్మా అంటున్నారని చెప్పారు. మండలంలో మందపాడు గ్రామంలో బ్యాలెట్ బాక్సులో రెండవ నెంబర్ వద్ద బటన్ నొక్కాలని ఓటరుకు పార్టీ నాయకుడు నంద్యాల కృష్ణ చూపిస్తూ ఓటును అభ్యర్థిస్తున్నారు. చినకాపవరం, పెదకాపవరం, చెరుకుమిల్లి, ఆకివీడు, కాళింగగూడెంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం కొనసాగించారు.


పెదఅమిరం అంతా వైఎస్సార్ సీపీ వైపే



పీవీఎల్‌ను కలిసిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు

కాళ్ల : పెదఅమిరం గ్రామమంతా వైఎస్సార్ సీపీ వైపే ఉందని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు ధీమా వ్యక్తం చేశారు. కాళ్ల మండలం పెదఅమిరం పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం పెదఅమిరం పార్టీ నాయకులు, పంచాయతీ బోర్డు సభ్యులు పీవీఎల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా ప్రజలందరూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారని తెలిపారు. గ్రామంలో భారీ మెజార్టీ సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామకృష్ణంరాజు, జవ్వాది సత్యనారాయణ,నడింపల్లి సుబ్బరాజు, గ్రామ ఉపసర్పంచ్ జవ్వాది కిశోర్‌కుమార్, వార్డు సభ్యులు బిరుదుగడ్డ జాషువా, ఆరేపల్లి పరమేశ్వరరావు, సారేపల్లి దుర్గాప్రసాద్‌రావు, ఆకుల ప్రసాద్, ఆడిదల క్రిస్టఫర్, కాసాని దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కులస్తులు జగన్‌కి అండగా నిలవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న

వీరవాసరం: ముదిరాజ్ కులస్తులు సీఎం జగన్‌కి అండగా నిలవాలని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న కోరారు. వీరవాసరం మండలం నందమూరుగరువులో సోమవారం ముదిరాజ్ కులస్తుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్‌ల విజయానికి సహకరించాలని కోరారు.

జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం



ఉండి: పెదపుల్లేరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చెరుకువాడలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కోరుకొల్లులో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ డైరెక్టర్ మంతెన బాబు

గ్రామాల్లో విస్తృతంగా వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారాలు

ఉండి: మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని హోరెత్తిస్తున్నారు. సోమవారం మండలంలోని పెదపుల్లేరు, చెరుకువాడ గ్రామాలతో పాటుగా పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించుకొని జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందామని పలువురు వైఎస్సార్ సీపీ నాయకలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల వారికి మంచి చేసిన గొప్ప వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు.కానీ కులరాజకీయాలు చేసే దుర్మార్గులకు ఏ కులం వారు అండగా నిలవద్దని అన్నారు.మనకు మంచి చేసే జగన్‌మోహన్‌రెడ్డి కులం చూడలేదు,రాజకీయం చూడలేదు అలాంటప్పుడు ఆయనకు ఓట్లు వేసి ఆయన రుణం తీర్చుకునే సమయంలో కులరాజకీయాలు చేస్తున్న వారిని తరిమికొట్టాలరు. ఆయా కార్యక్రమాల్లో దాట్ల రంగమ్మ, సర్పంచ్‌లు కొండవేటి సాంబశివరావు, కరణం పార్వతీ వెంకటేశ్వర్లు, కొండవేటి సత్యనారాయణ,యడ్ల సత్యనారాయణ, ఎంపీటీసీలు చిగురుపాటి కృష్టాఫర్, రాయి రావులమ్మ, తాడేపల్లి రాజు, బాలాజీ, నాగన్న, అనిత, ప్రమీల, బిల్‌మోరియా, పరమేష్, మేరీ, చిట్టీ, బాలం రాజు, కలిదిండి సీతారామరాజు, కలిదిండి శివరామకృష్ణవర్మ, బ్యాంకు చైర్మన్ గుల్ల అప్పన్న,పాటూరి దొరబాబు, కమ్మిలి గణేష్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలన విప్లవాత్మకం

పాలకోడేరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన పరిపాలనతో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని రాష్ట్ర ఫారెస్టు డెవలప్మెంట్ డైరెక్టర్ మంతెన యోగేంద్రకుమార్ బాబు తెలిపారు. సోమవారం కోరుకొల్లు గ్రామంలో ఆయన ఇంటింటికీ తిరిగి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలన అందించారన్నారు. వాటిని చూసిన ప్రతిపక్షాలు దిక్కుతోచనిస్థితిలో పడ్డాయన్నారు. జగనన్న అందించిన సంక్షేమ పాలన ద్వారా ఒక్కో కుటుంబం రెండు లేదా మూడు పథకాలు అందుకున్నారని అన్నారు. గతంలో జన్మ భూమి కమిటీలు చెప్పిన వారికే పథకాలు అందేవని అన్నారు.కానీ జగనన్న పాలనలో ఎటువంటి సిఫారసులు లేకుండా అర్హతే ప్రాతిపదికగా పథకాలు అందాయని అన్నారు.టీడీపీ పాలనలో ఒకరు చనిపోతే వారి స్థానంలో ఇంకొకరికి పింఛన్ ఇచ్చే దుస్థితి ఉండేదని బాబు గుర్తు చేసారు. ఓటేసే ముందుకు గత పాలనకు, ఇప్పటి పాలనకు తేడా గమనించాలని కోరారు.రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు,ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు.ఆ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష



వేంపాడులో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కాళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులే జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా నిలబెట్టుకుంటారని గ్రామ మాజీ సర్పంచ్ వీరమల్లు బోసు తెలిపారు. వేంపాడు గరామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం ఇంటింటికీ వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా పీవీఎల్ నర్సింహరాజును, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారని అన్నారు.ఇతర ప్రాంతాల నుండి వచ్చి ప్రజలకు అదిచేస్తాను, ఇది చేస్తానను అని చెప్పేవారికంటే మనకు అందుబాటులో ఉండే పీవీఎల్ నర్సింహరాజుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు గంగయ్య,పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో కొనసాగుతున్న చేరికలు

ఆకివీడు: వైఎస్సార్‌సీపీలోకి వెల్లువలా మహిళలు, యువకులు చేరుతున్నారు. జగన్ మోహన్‌రెడ్డి అమలుజేస్తున్న పథకాలకు ఆకర్షితులై, తమ అభివృద్ధికి తోడ్పడుతున్న పార్టీకి అండగా నిలబడాలని పార్టీలో చేరి, పార్టీ అభ్యర్థుల విజయం కోసం సైనికుల్లా పనిచేసేందుకు ముందుకు వస్తున్నారు. ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని 9,10,8 వార్డులకు చెందిన మత్స్యకార మహిళలు, యువకులు 28 మంది సోమవారం పార్టీ నియోజకవర్గ పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, భీమవరం అసెంబ్లీ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, యువనాయకుడు కనుమూరి ఆనందవర్మల సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. పార్టీలో చేరినవారిలో కంచెర్ల సుజాత, వల్లభనేని నాగమణి, మల్లాడి నాగేశ్వరమ్మ, తిరుమలశెట్టి జ్యోతి, గునుపూడి సోమాలమ్మ, కొల్లాటి వెంకటేశ్వరరమ్మ, సంఘాని రమణ, కారాడి నాగమణి, కొప్పనాతి నాగేంద్ర, కొప్పనాతి శ్యామూల్‌రాజు, మణి, నాగలక్ష్మి, వీర్ల వెంకాయమ్మ, లంకె రాజు, చింతా చినబాబు, కొల్లి ప్రసాద్, బొడ్డు సీతయ్య, కోమలపరుపు పద్మ, మల్లాడి లక్ష్మి, పెదింట్లు, పొన్నమండ లక్ష్మి, తిరుమాని నాగేశ్వరరావు, తాండ్రజు సుబ్బలక్ష్మి, బొమ్మిడి సత్యవతి, తమ్మి బండయ్య, బొడ్డు మాణిక్యమ్మ, యోహాన్, చింతా బాలరాజు పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు వంగా జ్యోత్స్న, కట్టా రవీంద్రనాథ్, వార్డు ఇన్‌చార్జి జోగి నాగరాజు, మత్స్యకార సంఘ ప్రతినిధి కొప్పనాతి నర్సింహారావుల ఆధ్వర్యంలో మహిళలు, యువకులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



స్థానిక నగర పంచాయతీలో వైఎస్సార్ సీపీలో చేరిన మత్స్యకార మహిళలకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి



జనసేన కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ కండువా వేసి స్వాగతిస్తున్న నగర పంచాయతీ చైర్ పర్సన్ జామీ హైమావతి

వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన కార్యకర్తలు

ఆకివీడు: జనసేన పార్టీకి చెందిన ఇద్దరు కార్యకర్తలు సోమవారం నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి సమక్షంలో పార్టీలో చేరారు. జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ధర్మాపురం గ్రామానికి చెందిన సేలం అజయ్, పవన్ వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కటికతలు జాన్ వెస్లీ, సువర్ణ రాజు, జామి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ అధికారులకు అవగాహన సదస్సు



ఎన్ఎస్ఎస్ సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

భీమవరం: భీమవరం పట్టణంలోని బీవీరాజు కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ అధికారి వై శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అధికారుల బాధ్యత, చేయాల్సిన పనులు వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఐఆర్ కృష్ణంరాజు, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికే ఓటేయండి



భీమవరంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న గ్రంధి కుటుంబ సభ్యులు

భీమవరం (ప్రకాశం చౌక్): ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి ఓటెయ్యాలని, 2004 నుంచి 2009 వరకు, 2019 నుంచి 2024 వరకు భీమవరం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గ్రంధి కుటుంబ సభ్యులు సత్య రాణి, రాధిక, భువి శ్రీ, ప్రత్యూష, సుధ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రతి ఇంటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పదవిని సైతం త్యాగం చేసి జిల్లా కేంద్రాన్ని సాధించిన ఘనత ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కే దక్కిందని, ఒక బృహత్తర చరిత్రగా భీమవరానికి జిల్లా కేంద్రం నిలిచిందని అన్నారు. 2053 సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని 48 కోట్ల నిధులతో ప్రణాళిక బద్ధంగా తాగునీటిని అందచేయడానికి చర్యలు తీసుకోవడం కేవలం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మాత్రమే సాధ్యమైందని అన్నారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అల్లూరి నాగవల్లి, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పేదలకు మేలు చేశాం.. మళ్లీ ఆదరించండి

భీమవరం అర్బన్: అవినీతి రహిత పరిపాలన అందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైస్ ఎంపీపీ తిరుమాని గంగాభవాని, మాజీ సర్పంచ్ తిరుమాని బాలచంద్రరావు, ఎల్‌జీపాడు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ రేవు రాంబాబు అన్నారు. భీమవరం మండలంలోని దొంగపిండి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మద్దతుగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ 2004 నుంచి 2009 వరకు 2019 నుంచి 2024 వరకు నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. భీమవరం పట్టణాన్ని రూ. 130 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ పటిష్టం, ఓహెచ్‌ఆర్ ట్యాంకులు నిర్మాణం ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అంతేకాకుండా 100 పడకల ఆస్పత్రికోసం రూ. 16 కోట్లు విలువ చేసే 4 ఎకరాల భూమిని ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీర్చేందుకు రైల్వే అధికారుల సహకారంతో అండర్ టన్నెల్స్ నిర్మాణం చేపట్టారన్నారు. గ్రామ గ్రామాన సచివాలయాలు, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు నిర్మించి పాలనను గడప వద్దకు చేర్చారన్నారు. మనమంతా రెండు చోట్ల ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు తిరుమాని ధనంజయ రాజు, రేవు నాగరాజు, నాగిడి తాతయ్య, రామాని నాగమల్లేశ్వరరావు, కొల్లు రాజు, తదితరులు పాల్గొన్నారు.



దొంగపిండిలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయం



వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆకివీడు: రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ పరిపాలన ప్రజల్లో పూర్తి నమ్మకం కల్గించిందని క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, నియోజకవర్గ పరిశీలకురాలు పిల్లంగోళ్ళ శ్రీ లక్ష్మి చెప్పారు. స్థానిక సుఫీఖాదరీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం కార్యకర్తలు, నాయకుల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలుజేసిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రజా అవసరాల్ని తెలుసుకుని అప్పటికప్పుడే కొత్త పథకాల్ని అమలుజేసే సత్తాను జగన్ సాధించారన్నారు. చంద్రబాబు బూటకపు వాగ్దానాలు, అబద్ధపు మేనిఫెస్టోను ప్రజలు నమ్మడంలేదన్నారు. ఒంటరిగా పోటీకి రాలేక కూటమితో వస్తున్న చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్‌బీబీ, వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, కనుమూరు ఆనంద వర్మ, పలువురు నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కూటమిలో గ్రూపుల లొల్లి

- అంజిబాబుకు తలనొప్పిగా జనసేనలో గ్రూపులు
- ఎన్నికల ప్రచారంలోనే తన్నులాటలు
- టీడీపీ–జనసేన మధ్య సమన్వయ లోపం

భీమవరం: భీమవరం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిలో వీరవాసరం జెడ్పీటీసీ సభ్యుడు గుండా జయప్రకాష్‌నాయుడు కుంపటి రగిలిస్తున్నారు. వీరవాసరం మండలంలో జనసేన పార్టీని బతికిస్తూ టీడీపీకి జవసత్వాలు కలిగించిన జయప్రకాష్‌నాయుడిని పక్కన పెట్టడానికి జనసేననాయకులే ప్రయత్నాలు చేస్తుండడంతో ఆపార్టీలో గ్రూపు తగాదాలు ఎక్కువై పార్టీ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు)కు తలనొప్పిగా మారింది. గుండా వీరవాసరం మండలంలోనేగాక భీమవరం పట్టణంలో కూడా పార్టీ కార్యక్రమాలు చేపట్టడం జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు(చినబాబు)కు కంటగింపుగా మారింది. చినబాబు కంటే పార్టీలో పైచేయి సాధించడానికి గుండా పెద్ద మొత్తంలో ఖర్చుచేస్తూ పార్టీ క్యాడర్‌ను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనితో చినబాబు వర్గం జయప్రకాష్‌ను అడ్డుకోడానికి అనేక ప్రయత్నాలు ప్రారంభించారు. దీనిలో భాగంగా జనసేన అభ్యర్థిగా అంజిబాబును ప్రకటించి తరువాత నిర్వహించిన పార్టీ సమావేశంలో జయప్రకాష్ వర్గానికి చెందిన వీరవాసరం మండలం నందమూరుగరువు గ్రామానికి చెందిన వ్యక్తిపై దాడికి సిద్ధమయ్యారు. భీమవరంలో జనసేన ఎన్నికల కార్యాలయం ప్రారంభించిన తర్వాత జయప్రకాష్ వన్‌టౌన్‌లోని ఎన్నికల కార్యాలయానికి రాకూడదంటూ షరతులు విధించారు. దీనితో జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు వేరువేరు గ్రూపులుగా విడిపోయారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 5వ తేదిన వీరవాసరంలో అంజిబాబు నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొట్లాటకు దారితీసిందని చెబుతున్నారు. మండలంలోని టీడీపీ నాయకులు సైతం చినబాబుకు మద్దతుగా జయప్రకాష్‌ను టార్గెట్ చేస్తున్నారని ఇలా అయితే ఎన్నికల్లో ఎలా గెలుస్తామంటూ జనసేన క్యాడర్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. జనసేనలోని గ్రూపులను చక్కదిద్దే ప్రయత్నం అంజిబాబుగాని పార్టీ అధిష్ఠానం చేపట్టడం లేదని విమర్శలు విన్పిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా గ్రూపులతో జనసేన, టీడీపీ కొట్టుమిట్టులాడుతుండగా ఇవేమి పట్టనట్లు బీజేపీ వ్యవహరిస్తోంది. జనసేన అభ్యర్థి విజయానికి గండికొట్టే వ్యవహారాలు అనేకం జరుగుతున్నాయని పార్టీ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

ఉండి: అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు ఆర్‌ఓ, జిల్లా జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 1034 మంది ఓటు హక్కు వినియోగించుకోగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న నియోజకవర్గానికి వారిలో 896 మంది ఇతర జిల్లాలకు చెందిన వారు 138 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఐదు కౌంటర్లు ఏర్పాటు చేయగా వాటిలో నియోజకవర్గానికి నాలుగు, ఇతర జిల్లాల వారికి ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్న ఉద్యోగులు

డీఎన్నార్ ఆశయ సాధనకు కృషి చేయాలి



డీఎన్నార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమవరం: స్వాతంత్ర సమర యోధుడు, విద్యాదాత దంతులూరి నారాయణరాజు (డీఎన్నార్) జయంతి సందర్భంగా సోమవారం భీమవరం డీఎన్నార్ కళాశాల ఆవరణలోని నారాయణరాజు విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకట నర్సింహరాజు, గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) మాట్లాడుతూ కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి డీఎన్నార్ ఆశయాలకు అనుగుణంగా డీఎన్నార్ కళాశాలలో సామాన్యులకు సైతం అతితక్కువ ఫీజుతో విద్యా అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. డీఎన్నార్ విద్యాసంస్థల్లో కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో కెజి నుంచి పీహెచ్‌డీ వరకూ ఉచిత విద్యను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకరాజు పాండురంగరాజు, పి రామకృష్ణంరాజు, ప్రిన్సిపాల్ బీఎస్ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం అర్బన్: భీమవరంలోని ఏఎస్సార్ నగర్‌లోని 33/11 కేవీ ఇండోర్ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో 11 కేవీ లైన్లపై చెట్లు, కొమ్మలు తొలగించుట, వార్షిక మరమ్మతులు నిమిత్తం మంగళవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్‌ఖాన్ సోమవారం తెలిపారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
భీమవరం డివిజన్
90102 23729
Office mail : tpgadvt@gmail.com